మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

# ఖమ్మం

# భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం
25 సెప్టెంబర్ 2026

పేజీలు : 4

@mvaartanews

www.mivaartanews.com


# జర్నలిస్టులకు అండగా నిలబడే దమ్మున్న యూనియన్ టి జె ఎఫ్ దే.

- వచ్చే నెల మొదటి వారంలో ఖమ్మం డివిజన్ మహాసభలు.
- టీజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి.






ఖమ్మం సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి: జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీజెఎఫ్ అండగా ఉంటుందని, జర్నలిస్టుల కోసం నిలబడి కలబడే దమ్మున్న జర్నలిస్ట్ యూనియన్ టీజెఎఫ్ దే అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టీజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన టి యు డబ్ల్యు జె టి జె ఎఫ్ నగర కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రెస్ క్లబ్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిర్రా రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర తమ యూనియన్ దేనని , కష్టాల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడంతో పాటు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత తమదే అన్నారు. వచ్చే నెల మొదటి వారంలో టి జె ఎఫ్ ఖమ్మం డివిజన్ మహాసభలు ఖమ్మంలో నిర్వహిస్తున్నామని, ఈ సభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టు మిత్రులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ యూనియన్ నుంచి వి5 బ్యూరో ఇన్చార్జ్ కెవి, విజన్ ఆంధ్ర బ్యూరో ఇన్చార్జ్ రామకృష్ణ,అశోక్, నాగేశ్వరరావు తదితరులు టీజేఎఫ్ యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, అక్రిడేషన్ కమిటీ సభ్యులు నాగరాజు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు య లమందల జగదీష్, కరీష అశోక్,ఫోటోగ్రాఫర్ రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు పి. పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, హుస్సేన్, సహాయ కార్యదర్శులు బోనగిరి యాదగిరి ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్, మీడియా ఇన్చార్జ తిరుపతిరావు, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, మాధవి, కిరణ్మయి, శ్రీదేవి, నాగలక్ష్మి, సీనియర్ నాయకులు ఉత్కంఠం శ్రీను, సాయి కళ్యాణ్, ఎన్ టి వి సాయి, గౌరీ శంకర్, గోవింద్,రేపల్లె నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, రవి,లింగయ్య, నరసింహ రావు, భద్రం, రాంబాబు, లక్ష్మణ్, వెంకన్న, నాగరాజు, కూరపాటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోకుంటే సేవలు బంద్.

- ఈ నెల 30తో ముగుస్తున్న గడువు.
- జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య హెచ్చరిక.
- నేలకొండపల్లి రైతు వేదికలో రిజిస్ట్రేషన్ల పరిశీలన.





**నేలకొండపల్లి సెప్టెంబర్ మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో జిల్లాలో రైతులు వెంటనే తమ ఫార్మర్ రిజిస్ట్రేషన్ (డిజిటల్ క్రాప్ సర్వే) పూర్తి చేసుకోవాలని, లేనిపక్షంలో ప్రభుత్వ రాయితీలతో పాటు అన్ని రకాల సేవలు నిలిచిపోతాయని జిల్లా వ్యవసాయ అధికారి డీఏవో ధనసరి పుల్లయ్య హెచ్చరించారు. బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల సెప్టెంబర్ 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు పంట కొనుగోళ్లు,ఎరువుల విక్రయాలు,ఇతర ప్రభుత్వ రాయితీలు రావని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 77,862 మంది రైతులకు గాను,ఇంకా 76 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు.రైతులు నష్టపోకుండా ఉండేందుకు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 378 గ్రామాల్లో శరవేగంగా డిజిటల్ సర్వేజిల్లా వ్యాప్తంగా 378 గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే శరవేగంగా సాగుతోందని,ఇప్పటికే 50 శాతం సర్వే పూర్తయిందని డీఏఓ తెలిపారు.రాబోయే 15 రోజుల్లో మిగిలిన సర్వేను కూడా పూర్తి చేస్తామన్నారు.సర్వే పూర్తయిన తర్వాత రైతులకు మొబైల్‌కు మెసేజ్ వస్తుందని, ఒకవేళ అందులో ఏవైనా తప్పులు ఉంటే 72 గంటల్లోగా సరిదిద్దుకోవచ్చని సూచించారు.

జిల్లాలో పంటల సాగు వివరాలు..

(మొత్తం:5.40 లక్షల ఎకరాలు)

ప్రస్తుత సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 5.40 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నట్లు ఆయన వెల్లడించారు. పంటల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:

వరి:2,30,397 ఎకరాలు

పత్తి:2,35,637 ఎకరాలు

పెసర:30,169 ఎకరాలుచెరకు:1,246 ఎకరాలు.

కందులు:682 ఎకరాల

మినుములు:333 ఎకరాలు.

వర్షపాతం - పంటలు సేఫ్జిల్లాకు సాధారణంగా 761.6 మి.మీ వర్షపాతం అవసరం కాగా, ఇప్పటివరకు 532.4,మి.మీ కురిసిందని డీఏఓ తెలిపారు మరో రెండు రోజులు వర్షాలు పడితే మిగిలిన 30 శాతం లోటు తీరి నీటి ఇబ్బందులు తప్పుతాయన్నారు. ప్రస్తుతం 18 మండలాల్లో నీటి శాతం తక్కువగా ఉందని.కల్లూరు, కామేపల్లి,తల్లాడ మండలాల్లో సాధారణ స్థితికి చేరిందని చెప్పారు.ప్రస్తుత వర్షాలకు జిల్లాలోని అన్ని పంటలు సురక్షితంగా (సేఫ్‌గా) ఉన్నాయని పేర్కొన్నారు. యూరియా కొరత లేదుగత ఏడాది కంటే ఈసారి జిల్లాలో యూరియా పంపిణీ ఎక్కువగా జరిగిందని ఎక్కడా కొరత లేదని పుల్లయ్య స్పష్టం చేశారు.గత ఏడాది ఇదే సమయానికి 32,405 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగిస్తే,ఈ సీజన్‌లో ఇప్పటివరకు 39,618 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.

రైతులకు సూచన: వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని,పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఏవో ఎం. రాధ తదితరులు పాల్గొన్నారు.

## 27న రాచమళ్ల పుస్తకాల ఆవిష్కరణ.



**ఖమ్మం సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి:** ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఆధ్వర్యంలో ప్రముఖ కథా రచయిత రాచమళ్ళ ఉపేందర్ రచించినఉడికిన మెతుకు కథలసంపుటి,అక్షరానుభూతి సమీక్షల సంకలనం రెండు పుస్తకాలు అవిష్కరించనున్నట్లు సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జెడ్పీ మీటింగ్ హాల్ లో సాయంత్రం 6గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని ప్రముఖ సాహితీవేత్తలు హాజరు కానున్నారు. కవులు, రచయితలు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని వారు కోరారు.

## క్రైస్తవ సమాజ సమస్యల పై పాస్టర్స్ ఫెలోషిప్.

- ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు.





**భద్రాచలం సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి:**

దుమ్ముగూడెం మండలం, మారాయిగూడెం గ్రామంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు ఎమ్మెల్యే కి ఘనంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై పాస్టర్లతో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ఆత్మీయంగా చర్చించారు. ముఖ్యంగా ప్రార్థనా మందిరాలకు సంబంధించిన సమస్యలు, క్రైస్తవ సమాజ సంక్షేమం, పాస్టర్ల సమస్యలు, విద్యా--వైద్య సదుపాయాలు, మౌలిక వసతులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. అలాగే ప్రజలందరికీ సమానంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు, పాస్టర్లు క్రైస్తవ సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు..

## కాకతీయ యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు.

- విశిష్ట సేవలందించిన వారికి ఘన సన్మానం.



**నేలకొండపల్లి సెప్టెంబరు 24 మీ వార్త ఆర్ సి:** కాకతీయ యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విశిష్ట సేవలు అందించిన పూర్వ, ప్రస్తుత అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర అవార్డు పొందిన ప్రొఫెసర్ ఏ. వెంకటేశ్వర్లు కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం శాలువాతో, జ్ఞాపికతో సత్కరించారు. అదేవిధంగా మాజీ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్. జగదీశ్వరరావును ఆదిలాబాద్ మాజీ డీపీఓ సీహెచ్. వీరభద్రంను జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావుని సన్మానించారు. అంతే కాకుండా ప్రోగ్రాం ఆఫీసర్లుగా సేవలందించిన కామర్స్ లెక్చరర్ ప్రొఫెసర్ పి. సర్వేశ్వరరావుని, వ్యక్తిత్వ వికాస నిపుణులు గడ్డమనుగు రామారావుని బనిగండ్లపాడు కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులను కూడా ఘనంగా సన్మానించారు.

జాతీయ సేవా పథకం, కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వారు చేసిన విశిష్ట సేవలకు గాను సర్టిఫికెట్ జ్ఞాపికతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ, మాజీ కోఆర్డినేటర్లు, మాజీ డీపీఓలు, ప్రస్తుత ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు. సంగీత, నృత్య కార్యక్రమాలతో కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం మార్మోగింది.

## మండలంలో ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమాలు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన భాగ్యనగర్ తండా.

**కారేపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి:**



సింగరేణి మండలంలో అనేక గ్రామాల్లో గురువారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ముగింపు సందర్భంగా నిమజ్జనా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయితీ సామ్య తండా నందు గ్రామ ఏర్పాటు చేసిన



వినాయక మండపంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలచే ఏర్పాటుచేసిన కోలాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకులు గ్రామస్తులు కేరింతలు కొడుతూ గణపతి పప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా గాదెపాడు కారేపల్లి కారేపల్లి క్రాస్ రోడ్ గాంధీనగరం ఉసిరి కాయలపల్లి పోలంపల్లి పేరుపల్లి మాదారం కొత్త తండా గ్రామాల్లో సర్పంచుల పర్యవేక్షణలో జరిగాయి. గణేష్ విగ్రహాలనునిమజ్జనం చేసే ప్రాంతాల్లో ఆయా పంచాయతీలలో మండల అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారుఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోతు హీరా లాల్ ధారావత్ కళ్యాణ్ గాదపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ర వినాయకున్ని పూజించిన కలెక్టర్

**బోసి గ్రామంలో కర్ర వినాయకునికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు**



**నిర్మల్ :** నిర్మల్ జిల్లా తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పండుగలన్నీ కలిసి మెలసి జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి.



**కారేపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి:** గ్రామపంచాయతీ లో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం వేస్తే జరిమానా చెల్లించాల్సి ఉంటుందని రావోజీ తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అన్నారు.స్వచ్ఛతాహి సేవ 2026:కార్యక్రమంలో భాగంగా గురువారం హోమ్ కంపోస్టింగ్ ఎలా చేయాలో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని గ్రామపంచాయతీ ట్రాక్టర్లు లో నాలుగు రకాలుగా చెత్తను వేరు చేసి, ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలోని ప్లాస్టిక్ ను వాడకుండా, గుడ్డ సంచులు ఉపయోగించుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడటం సమిష్టి బాధ్యత అని తెలిపారు తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, సానిటరీ వ్యర్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సఅంగన్వాడి టీచర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పాయిగూడెం పంచాయతీలో చేయూత పింఛన్ల పరిశీలన.



**కారేపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ల లబ్ధిదారుల పరిశీలన గురువారం ఎంపీడీవో బానోత్ పద్మ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల వివరాలను తెలుసుకొని విచారించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా సంబంధిత వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు ..దరఖా స్తుదారుల నివాస స్థితి, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాల్సి ఉంటుందిఅన్నారు. అర్హత ఉన్న దరఖాస్తులను స్పష్టంగా గుర్తించడంతో పాటు, అనర్హత ఉన్న దరఖాస్తులకు నిర్దిష్ట కారణాన్ని చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్లో తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ పంచాయితీ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## భీక్యా తండాలో ఉట్టి కొట్టే కార్యక్రమం.. 20 ఏళ్లుగా కొనసాగుతున్న వైనం..

- ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించిన అజ్మీరా వీరన్న.



**కారేపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి:** ఆ గ్రామంలో గత 20 ఏళ్ల నుండి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రతి ఏడాది గ్రామ యువకులు,గ్రామస్తులు ఘనంగా జరుపుకుంటారు. ప్రతి ఏడాది నవరాత్రుల్లో భాగంగా గణేష్ నిమజ్జనానికి ముందు సుమారు మూడు గంటల పాటు ఈ వేడుకను జరుపుకుంటారు. తొమ్మిది రోజులపాటు గ్రామంలో గ్రామస్తులు వినాయకుని మండపం వద్ద సందడిగా గడుపుతారు. చివర రోజు అన్నదానాన్ని ప్రతి ఏడాది ఏర్పాటు చేస్తారు. గ్రామంలో వినాయకుని మండపం వద్ద గ్రామానికి చెందిన ముఖ్య ప్రశాంత్ దంపతులు దేవుని చేతుల్లో ఉన్న లడ్డును 12516 పాటను పాడారు.ఈ ఉట్టి కొట్టే కార్యక్రమానికి గిరిజన నాయకులు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా వినాయకుని పూజలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామంలో ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని మండలంలో ఎక్కడా లేనివిధంగా మా గ్రామంలో జరుపుకుంటారని అన్నారు. గ్రామంలోని యువకులు అందరూ కలిసి ఒకే తాటిపై ఉండి వినాయకుని నిమజ్జనం రోజు పిల్ల జల్లులతో కలిసి సందడిగా నృత్యాలు చేస్తూ వినాయకుని నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భూక్యా రాజేష్, గ్రామస్తులు వాంకుడోత్ బావు సింగ్, రాంకీ, నందియా, లచ్చు నాయక్, కిషోర్, రామకృష్ణ, కిరణ్,రమేష్, చంటి, వంశీ, దేవిలాల్, తరుణ్, పండు, సాయి, రాఘవేంద్ర, రామ్ చరణ్, జగన్, పవన్, మెట్టు, సురేందర్, సురేష్, హోంబ, ధరావత్ కిరణ్, చిట్టి, అరవింద్, అఖిల్ , గణేష్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ తండా గ్రామంలో వినాయక నిమజ్జనం.

పూజల్లో కాంగ్రెస్ నాయకులు గుడిపూడి.



**కారేపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుబ్బ తండా గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు పూజా కార్యక్రమాల ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ప్రత్యేక పూజల్లో కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు దుబ్బ పాల్గొని, విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి ఆశీస్సులతో దుబ్బ తండా గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సమృద్ధితో జీవించాలని, ప్రతి కుటుంబంపై విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్, అంగోత్ బాషా, అంగోత్ రాంబాబు, నూకల మోహన్ రావు, తేజావత్ భావ్‌సింగ్, అంగోత్ మధులత, బానోత్ రేణుక, గుగులోత్ బాలాజీ తదితర కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ఆఫీసర్ తో చేయూత.

- దరఖాస్తులపై గెజిటెడ్ అధికారుల క్షేత్రస్థాయి విచారణ.
- అర్హుల ఎంపికే లక్ష్యంగా మండలంలో ముమ్మర తనిఖీలు.
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాల సేకరిస్తున్న ఉన్నతాధికారులు.
- ఆర్థిక పరిస్థితి, భూమి, వాహనాలపై ఆరాప్రత్యేక యాప్‌లో వివరాల నమోదు.
- కలెక్టర్ లాగిన్‌కు నివేదికలు.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ఆర్ సి:**

నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆసరా (చేయూత) పింఛన్ల లబ్ధి కోసం నూతనంగా వచ్చిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే లక్ష్యంగా ఈ విచారణ ప్రక్రియ నేలకొండపల్లి మండలంలో ముమ్మరంగా సాగుతోంది. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్నతాధికారులు స్వయంగా పర్యటించి, దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి విచారణ చేపట్టారు. నిబంధనల ప్రకారమే లబ్ధిదారుల గుర్తింపుఈ విచారణలో భాగంగా దరఖాస్తుదారుల ఆర్థిక పరిస్థితిని ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఉందా సొంతంగా నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయా,నిర్దేశిత పరిమితికి మించి భూమి ఉందా అనే తదితర నిబంధనల అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. అనర్హులకు తావులేకుండా కేవలం నిజమైన పేదలు అర్హులకే పింఛన్ అందేలా క్షేత్రస్థాయి నివేదికలను సిద్ధం చేస్తున్నారు.



**గ్రామాల వారీగా అధికారుల తనిఖీలు..**

మంగాపురంతండా: మండల విద్యాశాఖాధికారి ఎం.ఈ. ఓ. బి. చలపతిరావు తండాలో పర్యటించి దరఖాస్తుదారుల వివరాలను,వారి జీవన ప్రమాణాలను పరిశీలించారు. కొత్త. కొత్తూరు డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి,స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు.ముజ్జుగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ ఎం. యర్రయ్య దరఖాస్తులను తనిఖీ చేసి,లబ్ధిదారుల అర్హతలను పరిశీలించారు.

కట్టుకాచారం: తహశీల్దార్ రాంప్రసాద్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నిబంధనల మేరకు విచారణ చేపట్టారు.సాఫ్ట్‌వేర్ యాప్‌లో వివరాల నమోదు. ఆన్‌లైన్‌లో వచ్చిన పింఛన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసిన వెంటనే అధికారులు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ యాప్‌లో అనుసంధానం చేస్తున్నారు. విచారణలో తేలిన వాస్తవ వివరాల ఆధారంగా, దరఖాస్తుదారుడు పింఛన్‌కు అర్హుడా? కాదా? అనే అంశాన్ని రిమార్క్స్ కాలమ్‌లో స్పష్టంగా నమోదు చేస్తున్నారు.ఒకవేళ ఎవరికైనా అర్హత లేకపోతే దానికి గల కారణాలను (అభ్యంతరాలను) కూడా అందులో పొందుపరుస్తున్నారు. ఈ విధంగా సిద్ధం చేసిన తుది నివేదికలను నేరుగా జిల్లా కలెక్టర్ లాగిన్‌కు ఆన్‌లైన్ ద్వారా సమర్పిస్తున్నారు. కలెక్టర్ ఆమోదం అనంతరం అర్హులకు నూతన పింఛన్లు మంజూరు కానున్నాయి.

## లివంతెన కూలిన ఘటనపై ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు, రూ. 5 కోట్ల నిధులతో పాములేరు వాగుపై నూతన వంతెన నిర్మాణం -ఎమ్మెల్యే జారే ఆదినారాయణ







**ములకలపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**అశ్వారావుపేట నియోజకవర్గ లిఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ రోజు ములకలపల్లి మండలం కంపగూడెం శివారులో కూలిపోయిన పాములేరు వాగు వంతెన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రవాణా కష్టాలను తీర్చేందుకు త్వరలోనే రూ. 5 కోట్ల నిధులతో నూతన వంతెన నిర్మాణాన్ని చేపడుతున్నామని స్పష్టం చేశారు. అనంతరం వంతెన కూలిపోవడంతో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు చేపడుతున్న ప్రత్యామ్నాయ మార్గాలపై ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ అండ్ బీ డీఈ విశ్వనాథ్, ఎస్సై మధు ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ నరేష్ కుమార్ తదితర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాల్వంచ వైపు వెళ్లే భారీ వాహనాలను సత్తుపల్లి మీదుగా దారి మళ్లించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కార్లు, ద్విచక్ర వాహనాలను మాదారం, అన్నపురెడ్డిపల్లి, బుగ్గపాడు మీదుగా దమ్మపేటకు వెళ్లేలా, అదే విధంగా దమ్మపేట నుంచి వచ్చే వాహనాలను కంపగూడెం అడ్డరోడ్డు, తిమ్మంపేట, బూర్గంపాడు మీదుగా పాల్వంచకు చేరుకునేలా దారి మళ్లింపు ఏర్పాట్లు చూడాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రవాణా వ్యవస్థను పునరుద్ధరించే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆయా మండలాల అధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు , మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి ,మాజీ సర్పంచ్ కారం సుధీర్ , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్తి సుమిత్, సురభి రాజేష్ ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎడతెరిపి లేని వర్షాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల రాంబాబు ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టినటువంటి దమ్మపేట పంచాయతీ ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు

**దమ్మపేట సెప్టెంబర్ 24 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అర్నాబ్ తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజా జీవితానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో సహాయ చర్యలు చేపట్టాలి అని సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆదేశాలతో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు గురువారం ఉదయం పగడాల రాంబాబు ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో రోడ్డు పై పడిన చెట్లను, కాల్వల్లో అడ్డుపడ్డ చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను పూడికతీత పనులు చేపట్టి తొలగించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వకుండా చేస్తూ, ప్రజల భద్రత, సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాము అన్నారు. గ్రామ ప్రజలు వర్షాలకు ఎక్కడైనా చెట్లు కానీ, కరెంటు స్తంభాలు గాని పడితే వెంటనే 9177324267, 9959133861 మొబైల్ నెంబర్లకు తెలియచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గ్రామస్తులు , దారా ప్రసాద్, మిట్టపల్లి సురేష్, గట్ల నాగరాజు, ఎనుములేటి దేవయ్య, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, పటాన్ యాకూబ్ ఖాన్, ముక్కు మనోజ్ కుమార్, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, కొప్పర్తి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## అంకంపాలెం గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుచున్నవి

**దమ్మపేట సెప్టెంబర్ 24 మీ వార్తా ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, అంకంపాలెం లో గల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గిరిజన ప్రాంత విద్యార్థినులకు ఇంటర్ మొదటి సంవత్సరం (1 ఇయర్) లో ప్రవేశాలు నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. కావున అర్హత కలిగిన గిరిజన విద్యార్థినులు నిర్ణీత గడువులోపు కాలేజీ కి వచ్చి దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరనైనది.దరఖాస్తు స్వీకరణకు ప్రారంభ తేదీ 24/09/2026 నుండి చివరి తేదీ 26/09/2026 వ తేదీ వరకు అవకాశం కలదు. ఖాళీలు వివరాలు ఎంపీసీ గ్రూప్ 3, సీఈసీ గ్రూప్ 7, ఎచ్ఈసీ గ్రూప్ 7 సీట్లు అందుబాటులో కలవు. గమనిక :- దరఖాస్తు చేసిన విద్యార్థినులు అవసరమైన అన్ని ధ్రువపత్రాలతో సమయానికి కళాశాలలో హాజరు కావలసినదిగా తెలియచేయబడుచున్నది. వివరాలకు కళాశాల ప్రిన్సిపల్ మేడం షేక్. భీజాంబీని 9490957285 సంప్రదించగలరు.

## తుఫాను నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

- ప్రజలకు, రైతులకు అండగా నిలవాలి



**దమ్మపేట సెప్టెంబర్ 24 మీ వార్తా ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** తుఫాను ప్రభావంతో మండలంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, చెరువులు ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు. ఈ పరిస్థితుల్లో గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలవాలని కోరారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైనట్లు, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు ముఖ్యంగా పోలీస్ శాఖ వారికి 75691 94946 తెలియజేసి సహాయక చర్యలు చేపట్టేలా సమన్వయం చేయాలని సూచించారు. అలాగే వర్షాల కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా వాగులు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రకృతి విపత్తు సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అమ్మ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోవనమాల శ్రీనివాసరావు దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, చిన్నశెట్టి చిట్టిబాబు దమ్మపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## లూనావత్ తావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నాయక్ తండా ఉద్యోగ, ఉపాధ్యాయులు

**కామేపల్లి, సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి :**



కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెంది న లూనావత్ తావు అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు.దీంతో వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం ను గమనించిన నాయక్ తండా ఉద్యోగ, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తావు సతీ మణి లూనావత్ బుజ్జి కి రూ.15,500 ను గురువారం ఆర్థిక సాయం గా అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయం చేసిన ఉద్యోగస్తులు రవి కుమార్,రమేష్,ఎల్.కృష్ణ,బాసు,వంశీ, సురేందర్,బాలు,మోతిలాల్,జనార్ధన్,కవిత, పార్వతి,మోహన్,సుమన్,సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలం లో కుండపోతగా భారీ వర్షాలు

- అలుగులు పడిన చెరువులు, వాగులు
- సాగునీటి వనరులకు జలకళ
- ఆనందోత్సాహంలో రైతులు
- ఉధృతంగా ప్రవహిస్తున్న పొన్నెకల్లు బుగ్గ వాగు
- పరిశీలించిన తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై, ఏవో
- ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు





**కామేపల్లి, సెప్టెంబర్ 24మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం లో తుఫాన్ ప్రభావం వలన రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు అ లుగులు పడ్డాయి.నీటితో నుండి ఉధృతంగా ప్రవహిస్తూ జలకళను సంతరించుకున్నాయి. వాటిని తిలకించి రైతులు, వ్యవసాయ కూలీలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఊట్కూరు పెద్ద చెరువు అలుగుపడి పరవళ్ళు తొక్కుతుంది.కొత్త లింగాల- డోర్నకల్ ప్రధాన రహదారి లోని బండిపాడు స్టేజి వద్ద గల పొన్నెకల్లు బుగ్గ వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తుంది.వరద నీరు భారీగా వచ్చి చేరడంతో వాగు ఉధృతంగా ప్రవ హిస్తూ జలకళను సంతరిం చుకుంది.జలకళను తిల కించి పలువురు రైతులు, ప్రయాణికులు,వాహనదా రులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశాల మేరకు బుగ్గవాగు ను తహశీల్దార్ కేవీ శ్రీనివాసరావు,ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎస్సై పి. శ్రీకాంత్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్యతారా దేవి గురువారం పరిశీలించారు. వరద తీవ్రత పెరిగితే నీరు ప్రధాన రహదారిపైకి వచ్చే అవకాశం ఉండటంతో వారు క్షేత్రస్థాయిలో పరిస్థి తిని పరిశీలించి తగిన ముందస్తు చర్యలు చేపట్టారు.పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు, పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేశారు.వాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలని,ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాగు వద్ద పహారా కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కాగా



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన రెండు రోజులుగా విరామం లేకుండా భారీ వర్షాలు కురవడంతో సామాన్య ప్రజా జీవనానికి అంతరాయం కలిగింది.పల్లెల్లో పారిశుద్ధ్యం లోపించింది. విద్యుత్ సరఫరా కూడా అంతరాయం కలిగింది. వర్షాల వలన వరి పంట సాగు చేసిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తుండగా,పత్తి పంట సాగు చేసిన రైతులు బలమైన

ఈదురు గాలులతో వర్షం కురవడంతో కాయలు ఏర్పడిన పత్తి చెట్లు విరిగి దెబ్బతింటాయని ఆందోళనకు లోనవుతున్నారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక సాగునీటి వనరులు నిండలేదు.ఇక పంటల సాగు కష్టతరమేనని రైతులు భావించారు.ఈ తరుణంలోనే తుఫాన్ ప్రభావం వలన భారీ వర్షాలు కురవడంతో సాగునీటి వనరులు నీటితో నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.జలకళ ను సంతరింపజేస్తూ చూపరులను ఆనందపరుస్తున్నాయి.

## వర్షపు నీటి మళ్లింపునకు

# యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీల శుభ్రత

- ప్రకాష్ నగర్ కాలనీ, హైవే రోడ్డు వెంట కచ్చా డ్రైనేజీలలో జెసిబి తో సిల్ట్ తొలగింపు

**దమ్మపేట సెప్టెంబర్ 24 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, మందలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తమయ్యారు, ప్రకాష్ నగర్ కాలనీలోని డ్రైనేజీలు సిల్ట్ తో నిండిపోవడంతో వర్షపు నీరు ఇళ్ళలోకి ప్రవేశించే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు.

వర్షపు నీరు సాఫీగా కాలువల ద్వారా బయటకు వెళ్లేలా యుద్ధ ప్రాతిపదికన జెసిబి సహాయంతో కచ్చా డ్రైనేజీలను శుభ్రం చేసే పనులను చేపట్టారు. ప్రకాష్ నగర్ కాలనీ తో పాటు హైవే రోడ్డు ప్రక్కన ఉన్న కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్, తదితర వ్యర్థాలను తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ పనులను సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ చింతలపాటి



మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. డ్రైనేజీల్లో నీరు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో శుభ్రత పనులు చేపడుతామని పంచాయతీ పాలకవర్గం పేర్కొంది. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డ్రైనేజీల్లో చెత్త చెదారం వేయకుండా సహకరించాలని సూచించారు.

# కార్పెంటర్స్ కు ఉజ్వల భవిష్యత్తు.

- అట్టహాసంగా జాతీయ కార్పెంటర్స్ దినోత్సవ వేడుకలు.

**ఖమ్మం సెప్టెంబర్ 24,మీ వార్త ప్రతినిధి.**

కార్పెంటర్స్ కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని యాక్షన్ టెస్సా వైస్. ప్రెసిడెంట్ అజయ్ కుమార్ పాండే,మేనేజర్ డాక్టర్ వై.జనార్ధన్ రెడ్డి,బ్రాంచ్ మేనేజర్ బి.అర్.వి.మూలా రెడ్డి,సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ డి.నాగార్జునరెడ్డి,స్థానిక మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎ.కరుణాకర్ అన్నారు.ఖమ్మం బైపాస్ రోడ్ లోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యాక్షన్ టెస్సా ఉత్పత్తుల అథారైజ్డ్ భవిష్యత్తుకు ఆర్థిక వృద్ధిని చూపిస్తాయని, భారతదేశంలోనే పరిశ్రమ సంస్థ ఉందన్నారు.జాతీయ కార్పెంటర్స్ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరగాయన్నారు. 600 ల మంది కార్పెంటర్లకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేశామని తెలిపారు. కార్పెంటర్స్ డే సందర్భంగా కంపెనీ టెస్సా ఉత్పత్తులు ఉపయోగించే కార్పెంటర్స్ కోసం 4 పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.మీ భద్రత కోసంరూ.2 లక్షల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కుమార్తె వివాహానికి బోర్డుతో తయారు చేసిన ఫర్నిచర్‌పై రూ.50,000 వరకు సహాయం.పిల్లల ఉన్నత విద్య కోసం రూ.11,000 స్కాలర్‌షిప్ సహాయం కుటుంబ సభ్యుల కోసం 3 నెలల కోర్సు, విలువ రూ.50,000.ఈ కోర్సులో వసతి సౌకర్యంతో పాటు, కోర్సు పూర్తయ్యాక ఉద్యోగ అవకాశం ఉంటుందని వెల్లడించారు.విశాఖపట్నం అనకాపల్లి దగ్గర రాంబిల్లిలో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ని 126 ఎకరాల్లో ప్రారంభిస్తున్నామని తెలిపారు. అనంతరం ఉత్సాహంగా సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో




డిస్ట్రిబ్యూటర్,శ్రీ శ్రీనివాస ప్లైవుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కార్పెంటర్లు ఉత్సాహంగా అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షపు నీటితో నిండిన ప్రాంతం లో తక్షణ చర్యలు

- కెప్టెన్ బంజర సర్పంచ్ అచ్చమ్మ

**కామేపల్లి, సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామం లో భారీ వర్షానికి పలు ప్రాంతాలలో రోడ్లు వర్షపు నీటితో నిండి పోయాయి.ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆరేం అచ్చమ్మ వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా నిలిచిపోయిన వర్షపు నీటిని తొలగించేం దుకు చర్యలు చేపట్టారు. సిబ్బందితో నీటిని బయటకు పంపించే పనులను దగ్గరుండి చేపట్టారు.ప్రజల సమస్యలను గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో స్పందిస్తూ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం పట్ల గ్రామస్థులు సర్పంచ్ ని గురువారం అభినందిం చారు.ప్రజల సమస్య



తన సమస్యగా భావించి ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న సర్పంచ్ ఆరేశీ అచ్చమ్మ కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## అరసం ఆధ్వర్యంలో మహబూబాబాద్

# జిల్లా కేంద్రంలో కవి సమ్మేళనం.



**కొత్తగూడెం సెప్టెంబర్ 24 మీ వార్త ఆర్ సి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ లైన్స్ క్లబ్ భవన ప్రాంగణం లో అభ్యుదయ రచయితల సంఘం మహబూబాబాద్ జిల్లా సమావేశం కేదాసు రమేష్ అధ్యక్షతన జరగగా కవి రచయిత అభ్యుదయ రచయితల సంఘం అరసం మహబూబాబాద్ జిల్లా నిర్మాణ బాధ్యుడు కొంపెల్లి రామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తేది :27.09.2026 ఆదివారం ఉదయం 10 గంటలకు లయన్స్ క్లబ్ మహబూబాబాద్ కంకర బోర్డు నందు జరుగు కవి సమ్మేళనం జయప్రదం చేయాలని కవులు రచయితలకు ఆహ్వానం పలికారు. ఈ సమావేశంలో రామయ్య మాట్లాడుతూ ఆదివారం జరిగే కవి సమ్మేళనం లో పాల్గొనే కవులు సామాజిక అభ్యుదయ భావజాలం ఉన్న కవితలకు మాత్రమే అవకాశం ఉంటుందని, ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు ఉండదని, మీ పేరు కొంపెల్లి రామయ్య చరవాణి నెంబర్ 7032504646 కు కేదాసు రమేష్ సెల్ నెంబర్ నీలం వెంకటేశ్వర్లు సెల్ నెంబర్ నన్ను సంప్రదించాలని మరియు వీరి వద్ద తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని, సమాజం పట్ల మన బాధ్యతతో కవులు కవయిత్రులు అధిక సంఖ్యలో తమ విలువైన సమయాన్ని కేటాయించి పాల్గొనాలని కోరారు. ఈ అభ్యుదయ రచయితల సంఘం నిర్మాణ సన్నాహక సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి కవులు రచయితలు కళాకారులు కట్లోజు పాండురంగ చారి, నీలం వెంకటేశ్వర్లు, గన్నోజు ప్రసాద్, గుర్రం సత్యనారాయణ, సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి, పింగళి శ్రీనివాస రావు, సురేష్, అజ్మీర వేణు, తండ సందీప్, గాథ్యం శ్యాంప్రసాద్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు వెళ్లి.అనంతలోకాలకు వెళ్లిండు..

- డ్రైయినేజీలో పడి మృతి.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ఆర్ సి:**



వినాయక మండపం వద్ద అన్నదానం కు వెళ్లి. అనంతలోకానికి వెళ్లాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా గ్రామానికి చెందిన తేజావత్ బాలా (60) అనే వృద్ధుడు బుధవారం రాత్రి గ్రామంలో వినాయక మండపం వద్ద అన్నదానం జరుగుతుండుగా. భోజనం చేసి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు మురుగు కాల్వలో పడ్డాడు.గురువారం తెల్లవారు జామున డ్రైయినేజీలో విగతజీవిగా పడి ఉన్నాడు.చీకట్లో వర్షం కారణంగా కుటుంబ సభ్యులు,గ్రామస్తులు గమనించకపోవటంతో డ్రైయినేజీలో పడి మృతి చెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

## వర్షంతో అవస్థలు.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 24 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన





ప్రజలు అవస్థలు పడ్డారు. గురువారం కురిసిన వర్షం కు మంగాపురంతండా లో భూక్యా శివాజీ కి చెందిన ఇళ్లు శిధిలావస్థలో ఉండటంతో పై కప్పు కూలింది.దీంతో ఇంటిలో ఉన్న సామాన్లు తడిసి ముద్దెయ్యాయి. దీంతో ఆ కుటుంబం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నాయి. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి-మంగాపురం గ్రామాల మధ్య రహదారి పై చెట్టు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టారు. వివిధ గ్రామాలలో వర్షాలకు ప్రజలకు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు స్థానిక పంచాయతీ అధికారులను ఆదేశించారు.నాచేపల్లి రహదారి లో నిలిచిన రాకపోకల పై మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అప్రమతం చేశారు. చెట్లు తొలిగింపు పనులను పరిశీలించారు. మండలం లోని పలు కార్యాలయాలు, రహదారులు వర్షంకు తడిసి చిత్తడిగా మారాయి.చెరువు మాదారం చెరువు అలుగు పోసేందుకు చేరువలో ఉంది.

## గురవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి పువ్వాడ



కారేపల్లి, సెప్టెంబర్ 24: మి వార్త ప్రతినిధి సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన మాజీ ఆర్టీవో మెంబర్,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వల్లభనేని రామారావు తండ్రి వల్లభనేని గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం విశ్వనాథపల్లిలోని గురవయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గురవయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,ముత్యాల సత్యనారాయణ,కూరాకుల వలరాజు,వీరు నాయక్,లక్ష్మణ్ నాయక్, దేవభక్తిని కిషోర్,వెంకయ్య, శ్రీనివాసరావు,సురేష్, వీరేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయుల పెన్షన్ల చర్చలు సఫలం.

- రెండు డిఏలకు ప్రభుత్వం అంగీకారం.

ఖమ్మంసెప్టెంబర్ 24,మీ వార్త ప్రతినిధి.





ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ప్రధాన సమస్యల పరిష్కారంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ రెండు డిఎ లను విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకోవడం, ఓపిసి పై కమిటీ ఏర్పాటు చేయడం, పిఆర్సి నివేదికను త్వరగా తెప్పించి అమలు చేసే దిశగా చర్యలు చేపట్టడం పట్ల తెలంగాణ ఉద్యోగుల జేఏసీ టీజీజాక్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా టీజీజాక్ చైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వి. రాజశేఖర్ ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధులు ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి, ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన న్యాయబద్ధమైన సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని టీజీజాక్ నాయకులు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం ఇదే విధమైన సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతుందని టీజీజాక్ ఆశాభావం వ్యక్తం చేసింది.
ఈ కార్యక్రమంలో టీజీజాక్ ప్రతినిధులు ఎస్. రాములు, రమేష్ పాక, కృష్ణుడు, కుమారస్వామి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీ రాబర్ట్ బ్రూస్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల లో నిలిచిన వర్షపు నీటిని తొలగించిన సర్పంచ్, కార్యదర్శి

కామేపల్లి, సెప్టెంబర్ 24 మీ వార్త ప్రతినిధి :





కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో రహదారులకు ఇరువైపులా నిలిచిపోయిన వర్షపు నీటిని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం తొలగించారు. సైడ్ కాలువలు తీసి పక్కకు మళ్ళించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లూసీ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసానివ్వాలి



**సోనాల** : సొనాల మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సూసింద్ అనే కౌలురైతు గత కొన్ని రోజుల క్రితం సాగు చేస్తున్నా పంట పొలం లోనే పురు గుల మందుతాగి ఆత్మహత్మ చేసుకున్న కుటుంబాన్ని రైతు స్వరా జ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు షారుక్ కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వాస్తవ ఆర్థి క స్థితిగతులపై కుటుంబ సభ్యుల నుండి సమాచారం తీసుకుం టూ, తాను తీసుకున్న కౌలు భూమి 4 ఎకరాల భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నా సందర్భంలో తను సాగుచేస్తున్న పంట భూమిలో పత్తికట్టే తీస్తున్న క్రమంలో పంటలకు అయినా ఖర్చులకి మరియు గత ఏడాదిలో ఆశించినంత పంట దిగుబడి రాక వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వాస్తవంగా గత సంవత్సరం ఆగస్టు 16 నుండి నవంబర్ 04 వరకు కురిసిన అతి భారీ వర్షాలకి పంటాం తాయు ఎదుగకుండా మరొక పక్క ప్రకృతి విపత్తుల ద్వారా పంటలకి అధిక వర్షపాతలు నమోదు కావడంతో తాను సాగుచేసిన పంట భూమిలో ఆశించినంత పంట దిగుబడి రానందున మరియు ఈ ఖరీఫ్‌లో ఆశించినంత పంట ఎదుగుదల లేకపోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. ఈ యొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారంతో పాటు ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో కిసాన్ మిత్ర ఫీల్డ్ కోఆర్డినేటట్ షారుక్, సునీల్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని మోదీ రాజీనామా చేయాలి

ఎన్నికల సంఘంపై వస్తున్న ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలి
ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల** : దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్న వేళ ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిదని ఎంపీ వంశీకృష్ణ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల అర్హతలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోదీకి జవాబుదారీనా.. లేక రాజ్యాంగానికి, దేశ ప్రజలకు జవాబుదారీనా అని వంశీకృష్ణ ప్రశ్నించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన.. ఓటర్ల జాబితాలో మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమేనని ఎంపీ అన్నారు. కోట్లాది మంది ఓటర్లకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలిచేలా ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కోరారు. ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు మౌనం సమాధానం కాదని, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ పై తన బాధ్యతను స్పష్టం చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాథులకు జెండా ఊపి స్వాగతం



**మంచిర్యాల** : సీసీసీ నస్పూర్‌లో గురువారం గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు హిందూ ఉత్సవ సమితి వేదిక వద్ద నస్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ జెండా ఊపి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి కర్ణకంటి రవీందర్, సతీష్ భవాని (కామాఖ్య దేవాలయం), నస్పూర్ లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ రఘుపతిరావు, రాజలింగం, శ్రీరామోజ్ రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. గణనాథుల శోభాయాత్ర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా కొనసాగిన గణేశుడి శోభయాత్ర





జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం రోజున గణేశుడు శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. తొమ్మిది రోజులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మహిళలు,యువతి యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. చేరుకున్నాడు. పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మండల కేంద్రంలో ని ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంలో మాదంశెట్టి భూమేష్ అండ్ బ్రదర్స్ పాల్గొని రూపాయలు 41 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఆ గ గణనాథుడి వద్ద శోభాయాత్ర నిమజ్జనం కోసం వాహనాన్ని అలంకరించిన తీరు , మహిళలు, యువతీ యువకులు చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్ర అనంతరం సమీపంలోని చెరువులు గోదావరిలో గణేషుడిని నిమ్మజ్జనం చేశారు. భారీ వర్షం పడిన, కరెంట్ లేకపోయినా గణేశుడి శోభయాత్ర మాత్రం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగింది,శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## సదుపాయాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్** గోదావరి పుష్కరాలకు బాసరకు వచ్చే భక్తులందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసరలో పుష్కరాల పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల పార్కింగ్, వీఐపీ, వీవీఐపీ ల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మించనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల రాకపోకల సామర్థ్యానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను ఆయా మార్గాలవారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. భక్తుల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని చెప్పారు. అనంతరం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.